# గిఫ్ట్

*

రచన:
శ్రీ కె. వీరభద్రరావు, బి. ఎ. బియిడి.



(రచయిత)

ప్రభాకరం సరాసరి ఆఫీసు నుండి యింటికి వచ్చాడు....

సరిగ్గా సమయం సాయంత్రం 5-30 ని॥లు అయింది. స్కూటర్ స్టాండు వేసి ఇంటిలోనికి అడుగు పెడుతూ ఉంటే క్రొత్త గొంతులు వినబడ్డాయి. తల పైకెత్తి చూశాడు. 50 సం॥లు పైబడ్డ ఆడ-మగ యిద్దరు, 35 సం॥లు వయస్సు కల్గిన ఆడ-మగ యిద్దరు కాఫీలు త్రాగు తున్నారు. అలికిడికి అందరూ ప్రభాకరం వైపు చూశారు. ప్రభాకరం తండ్రి పరంధామయ్యగారు మా అబ్బాయి ప్రభాకరం అంటూ అందరికీ పరిచయం చేశారు. ప్రభాకరం అందరికీ యథాలాపంగా చిరునవ్వుతో రెండు చేతులెత్తి నమస్కారం చేశాడు. అందరి ముఖాలలోను ఒక విధమైన సంతృప్తి. ప్రభాకరం బట్టల మార్పు కోసం లోపల గదిలోనికి అడుగు పెట్టాడు. పరంధామయ్యగారు ప్రభాకరం ఆఫీసు విషయాలు అందరికీ వివరిస్తున్నారు. వచ్చిన వాళ్ళలో ఒకావిడ 'ఈడూ-జోడూ బాగుంటుంది' అని అంటోంది. లీలగా ప్రభాకరానికి మాటలు వినబడ్తు న్నాయి. విషయం అర్థం అయింది. తనకి పెళ్ళివారు వచ్చారు.

ప్రభాకరానికి ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగం వచ్చి ఇంకా ఆర్నెలలు కాలేదు. అప్పుడే ఇది మూడో సంబంధం. తల్లీ దండ్రీ ఒకటే పోరు - పెళ్ళి చేసుకోమని. తన బాధ అర్థం చేసుకోరు. అలాగని తనకు వచ్చిన కష్టమేమిటో అమ్మ, నాన్నతో చెప్పలేదు. మరి వాళ్ళకెలా తెలుస్తుంది.

ప్రభాకరం స్త్రీ ద్వేషా ! లేక ప్రభాకరం మగాడు కాదా !

పెద్దవాళ్ళు కదా ! కోడలు వస్తే ఇల్లు కళకళ లాడుతుందని, కూతుళ్ళ లేని లోటు తీరుతుందని, తద్వారా మనుమలను ఎత్తుకోవచ్చని. కానీ ప్రభాకరం పెళ్ళికి ఒప్పుకోడేం ? పెళ్ళి చూపులు చూడడానికే రానంటాడు.

*   *   *

అసలు ప్రభాకరం పెళ్ళి చేసుకోగూడదనే నిర్ణయించు కున్నాడు. కారణం ఎవర్నైనా ప్రేమించి విఫలుడయ్యాడా ! పెళ్ళి పట్ల ప్రభాకరానికి నమ్మకం లేదా ? వివాహ వ్యవస్థంటేనే ప్రభాకరానికి చిరాకా ? లేక ప్రభాకరం స్త్రీ ద్వేషా ! లేక ప్రభాకరం మగాడు కాదా ? అన్న అనుమానాలు ఎవరికైనా రావచ్చు. కానీ పై అనుమానాలు ఏవీ నిజం కావు. మరయితే చక్కగా ఆంధ్రా బ్యాంకులో ఉద్యోగం చేసుకుంటూ స్వంత యిల్లు, కొంత బ్యాంకు బేలన్సు తన తల్లిదండ్రులకు ఏకైక సంతానమైన ప్రభాకరం ఎందుకు పెళ్ళి చేసుకోడు ?

*   *   *

అవి ప్రభాకరం డిగ్రీ ఫైనల్ యియర్ చదువుతున్న రోజులు. సరదాగా ఫ్రెండ్స్ అందరూ ఒక ఆదివారం పిక్‌నిక్‌కు బయల్దేరారు. ప్రభాకరంకూడ తన స్కూటర్‌తో ప్రయాణమయ్యాడు. హుషారుగా బీరు త్రాగి పాటలు

**....స్పృహ వచ్చిన ప్రభాకరంతో ఒక పిడుగు లాంటి వార్త చెప్పాడు. ఒళ్ళంతా చెమటలు పట్టాయి.**

పాడుకుంటూ, స్కూటర్లపై విన్యాసాలు చేసుకుంటూ వెళుతున్న సమయంలో ప్రభాకరం స్కూటర్ ఒక రాళ్ళ కుప్పను ఢీకొంది. ప్రభాకరం, అతని స్నేహితుడు సురేష్ రోడ్డుమీద దొర్లారు. సురేష్‌కి చిన్న చిన్న గాయాలు అయ్యాయి. కాని ప్రభాకరం పొత్తికడుపుకు ఒక రాయి తగిలింది. పైకి గాయం ఏమీ కనబడలేదు. కాని విపరీతమైన కడుపు నొప్పితో గిల-గిలా కొట్టుకుంటున్నాడు.... స్నేహితులందరూ కలసి ఒక వేన్‌లో ప్రభాకరాన్ని, సురేష్‌ని ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్ళారు. డాక్టరు చిన్న మైనర్ ఆపరేషన్ చేసి అందర్నీ పైకి పంపించి స్పృహ వచ్చిన ప్రభాకరంతో ఒక పిడుగు లాంటి వార్త చెప్పాడు....ప్రభాకరానికి ఒళ్ళంతా చెమటలు పట్టాయి. డాక్టర్‌ని నిలదీసి మళ్ళీ అడిగాడు. డాక్టరు మళ్ళీ మళ్ళీ చెప్పాడు. ప్రభాకరం నిక్షిప్తంగా ఒక నవ్వు నవ్వాడు. మరుక్షణం ముఖంలో నవ్వు మాయమయింది, ఒక దృఢ నిశ్చయానికి వచ్చిన వాడిలా తల ఒకసారి పంకించాడు. అప్పుడే ఒక స్థిరమైన అభిప్రాయానికి వచ్చాడు. "తను జీవితంలో పెళ్ళి చేసుకోరాదు."

ప్రభాకరానికి ఉద్యోగం వచ్చిన తర్వాత రెండు పెళ్ళి సంబంధాలు వచ్చాయి. అయితే "నేను అప్పుడే పెళ్ళి చేసుకోను." అని ప్రభాకరం అనడంతో అమ్మ, నాన్న కిమ్మనకుండా వూరుకున్నారు. కాని ప్రభాకరానికి యీ మధ్య మనసులో సంఘర్షణ మొదలయింది తన కొలీగ్‌లు

**ప్రభాకరానికి ఎంతో గర్వంగా వుంది— ఒక అందమైన అమ్మాయికి తను నచ్చాడని.**

సంసారం గురించి మాట్లాడే మాటలు, వారు భార్యా-పిల్లల పట్ల చూపే ఆప్యాయత, అనురాగం, అభిమానం చూస్తూ వింటూ ఉండే "తనూ పెళ్ళి చేసుకుంటే" అనిపిస్తుంది. స్కూటర్‌పై వెళ్ళిపోతున్న జంటల్ని చూస్తూ ఉంటే తన స్కూటర్ వెనకాల తన శ్రీమతి కూర్చుంటే బాగుందునే అనిపిస్తుంది. ఎవరైనా పిల్లల్ని ఎత్తుకుని ముద్దు పెట్టుకుంటూ ఉంటే, తనకీ ఇలాంటి అందమైన బాబు ఉంటే ఎంత బాగుంటుంది అనిపిస్తుంది. సంసారంలో ఇంత తియ్యదనం వుందా ?

మొత్తానికి ప్రభాకరం పెళ్ళి చేసుకోవడానికి నిర్ణయించుకున్నారు. తల్లి-తండ్రి ఎంతో ఆనందించారు. విజయనగరం పెళ్ళి చూపులకు వెళ్లారు. పెళ్ళి కొడుకును చూసి ఆడపెళ్ళివారు ఎంతో ఆనందించారు. కాఫీలు, ఫలహారాలు ముగిసిన తర్వాత పెళ్ళికూతురిని తీసుకు వచ్చారు. పేరు





మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారలచే తయారు చేస్తున్నాము

★

మల్లిస్సేరి బీడీలు

☆

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు

Gram : "Mallisseri" Phone: 24031

**Mallisseri Beedi Works**

SULLIVAN STREET, COIMBATORE-641 001.

ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన
♦ పాప్లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్
బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనది.
Phone: 25542
MEXICO KNITTING MILLS
5-F, Stans Road 3rd Street, TIRUPUR-638 602.
MEXICO KNITTING MILLS
TRADE MARK

'సులేఖ'. ముగ్ధమోహన సుందరి.... బ్రహ్మ స్పెషల్ ఇంట్రస్టుతో ప్రత్యేకంగా తయారు చేసిన బొమ్మలా వుంది.

'సులేఖ' చురుకైన కళ్ళతో ప్రభాకరాన్ని చూసింది. కళ్ళలో కోటి కాంతులు. ఎంత శక్తి వుంది? ప్రపంచాన్ని శాసించేటంత శక్తి వుంది. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. ముసి-ముసి నవ్వుతో ఆమె తల దించుకుంది. అంటే గ్రీన్ సిగ్నల్. ప్రభాకరం 'సులేఖ' కు నచ్చాడన్న సంగతి ప్రభాకరం అర్థం చేసుకున్నాడు. ప్రభాకరానికి ఎంతో గర్వంగా వుంది - ఒక అందమైన అమ్మాయికి నచ్చాడని. పెళ్ళి పట్ల ప్రభాకరానికి కోరిక మరింత ఎక్కువయింది. పెళ్ళిచూపుల తతంగం ముగిసింది.

* * *

సులేఖకు ప్రభాకరం వద్దనుండి ఉత్తరం వచ్చింది. వణికే చేతుల్తో సిగ్గు పడ్తూ కవరు చింపింది.

"ప్రియమైన సులేఖకు,

నేను పెళ్ళిచూపులు చూడడం ఇదే మొదటి సారి.... Love In First Sight అన్నట్లుగా పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే చేసుకోవాలి అన్న నిర్ణయానికి వచ్చాను. కాని నాలో వున్న ఒక లోపాన్ని తెలియజేసి నీ అంగీకారం అయిన పిమ్మట పెళ్ళిచేసుకుందామని ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. మాతృత్వంతోనే ఆడజన్మ సార్థకం అవుతుందని ప్రతి స్త్రీ నమ్ముతుంది. నాకు ఇంతకుముందు జరిగిన ఒక యాక్సిడెంట్ వలన నాకు 'తండ్రి' అయ్యే అవకాశం లేదని డాక్టర్ చెప్పారు. ఏ స్త్రీని అన్యాయం చేయకూడదని నేను పెళ్ళి ప్రసక్తి మానుకున్నాను. కాని నిన్ను చూసిన మరుక్షణం నాకూ పెళ్ళి చేసుకోవాలని అనిపించింది. జాగ్రత్తగా ఆలోచించి సమాధానం వ్రాయి.

ఇట్లు
నీ వాడు కావాలనుకొనే
ప్రభాకరం."

నెమ్మదిగా ప్రభాకరం ఉత్తరం చింపాడు.

"ప్రభాకరం గారికి,

మీ రూపం నాలో చెరగని ముద్ర వేసింది. మీ విశాల హృదయానికి, దూరాలోచనకు నే నెంతో సంతసించుచున్నాను. ఎన్నో లోపాలు కలిగి మాయమాటలు చెప్పి పెళ్ళి చేసుకొని స్త్రీని మోసగించే యీ రోజుల్లో నిష్కల్మషంగా, నిజాయితీగా ఉన్న విషయాన్ని నిర్భయంగా పెళ్ళికి ముందే కాబోయే భార్యకు తెలియజేయడం నిజంగా మీ సంస్కారానికి, మంచితనానికి నిదర్శనం. మనసు మంచిదవాలి గాని లోకంలో ఉన్న పిల్లలందరూ మన మన పిల్లలు కారా? ఎవరినైనా పెంచుకుంటే సరిపోతుంది గదా!

మీ శ్రీమతి కావాలనుకొనే
సులేఖ."

* * *

ప్రభాకరం, సులేఖల వివాహం వైభవంగా జరిగింది. మొదటి రోజు రాత్రి ప్రభాకరం తన కృతజ్ఞతను సులేఖతో ఇలా వివరించుకున్నాడు.

"నీ అంత మంచిమనిషి ఈ లోకంలో ఎక్కడ వెతికినా కనబడదేమో! నీవు నా జీవిత భాగస్వామివి కావడం నా పూర్వజన్మ సుకృతం. నిజంగా నీవు దేవతవు." ఈ మాటలు వినేసరికి సులేఖ గిల్టీగా ఫీలయ్యింది. ఆమె తల క్రిందికి వాలిపోతున్నట్లుగా అనిపించింది. తన భర్తకు ఉన్న నిజాయితీ తనకు లేదనిపించింది. కనీసం ఈ సమయంలోనైనా తన లోపం భర్తకు చెప్పడం కనీసధర్మంగా సులేఖ భావించింది.

ఏమైనా ఇద్దరిలోనూ ఉన్న లోపము ఒక్కటే!